RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి123 పేజీలు 04 శుక్రవారం17అక్టోబర్2025

# శ్రీశైలంలో ప్రధాని మోదీ..

## చంద్రబాబు, పవన్‌తో కలిసి ప్రత్యేక పూజలు.

మన సాక్షి గొంతుక డెస్క్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ శ్రీశైలం ఆలయాన్ని సందర్శించారు. ప్రధాని వెంట సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉండగా.. ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు.ప్రధాని హోదాలో మోదీ శ్రీశైలం రావటం ఇదే మొదటిసారి. గతంలో కేవలం నలుగురు ప్రధాన మంత్రులు మాత్రమే శ్రీశైలం వచ్చారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ, ఇందిగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు శ్రీశైలం సందర్శించారు. ఆ తర్వాత మోదీ మాత్రమే ప్రధానిగా శివయ్య దర్శనం చేసుకున్నారు.








## తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ షాక్

మన సాక్షి గొంతుక డెస్క్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది.బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్?ను సర్వోన్నత న్యాయస్థానం గురువారం కొట్టివేసింది.కేసు విచారణ హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది కావాలనుకుంటే పాత రిజర్వేషన్లపై ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది.అంతేకాదు రిజర్వేషన్లు 50 శాతం దాటడం రాజ్యాంగ విరుద్ధం అని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. హైకోర్టులో తదుపరి విచారణ కొనసాగుతుందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

## గుజరాత్ మంత్రులంతా రాజీనామా



మన సాక్షి గొంతుక డెస్క్ గుజరాత్ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ శుక్రవారం జరుగనున్నది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర మంత్రులంతా గురువారం రాజీనామా చేశారు.ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మాత్రమే రాజీమానా చేయలేదు.మంత్రివర్గంలో ఏకైక సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. గురువారం సాయంత్రం సీఎం నివాసంలో కీలక సమావేశం జరిగిందిశుక్రవారం ఉదయం 11.30 గంటలకు గుజరాత్ కొత్త మంత్రివర్గం ఏర్పడనున్నది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్‌లో కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నది.

## డిక్లరేషన్‌కే కట్టుబడి ఉన్నాం

మన సాక్షి గొంతుక డెస్క్ బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదుఅని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణ బీసీ జేఏసీ బంద్‌కు మద్దతు ఇస్తున్నాం. బంద్ విజయవంతం కావాలి. బీసీ బంద్‌తో కనువిప్పు కలగాలి. అసెంబ్లీలో మద్దతు ఇచ్చి బయటకు వచ్చి మోకాలడ్డు పడుతున్నారు. రాహుల్ గాంధీ ఎవరి వాటా వారికి నినాదం.. ఉద్యమంగా మారింది. రాహుల్ గాంధీ నినాదం గొప్ప వరం.బీసీ రిజర్వేషన్ల విషయంలో న్యాయ పరంగా పోరాడుదాం. రాజకీయాలు ఎన్నికల వరకే. రిజర్వేషన్ల విషయంలో అందరం ఏకం కావాల్సిన అవశ్యకత ఉంది. రిజర్వేషన్ల 9 వ షెడ్యూల్ చేర్చే విషయంలో ప్రధాని మోదీని అడిగేందుకు బీజేపీ నేతలు ఎందుకు జంకుతున్నారు. బీజేపీ బిఆర్ఎస్‌లో పాయికారి ఒప్పందంతో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్నారు.



## చికెన్ షాపులకు లైసెన్సులు

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో మాంస వ్యాపార రంగంలో పెద్ద మార్పుకు పునాది పడబోతోంది. ప్రతి కాలనీ, ప్రతి మూలన ఉన్న చికెన్, మటన్ షాపులు ఇప్పుడు నియంత్రణ పరిధిలోకి రానున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానం రూపొందిస్తూ చికెన్ షాపులకు తప్పనిసరిగా లైసెన్స్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ ఆలోచన వెనుక ఉన్న ఉద్దేశ్యం వాణిజ్య పరిమితి కాదు. ప్రజా ఆరోగ్యం, నాణ్యతపై ప్రభుత్వం చూపుతున్న జాగ్రత్త. అక్రమంగా పనిచేస్తున్న మాంస దుకాణాలు, స్టెరాయిడ్లతో పెంచిన కోళ్ల విక్రయం, సానిటరీ ప్రమాణాల లేకపోవడం వంటి అంశాలు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకునేలా చేశాయి.

## స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

మన సాక్షి గొంతుక డెస్క్ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం తొలగించింది. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరిగింది.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల కన్నా ఎక్కువ ఉంటే పోటీ అనర్హతగా ఉన్న నిబంధనను మంత్రివర్గం ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇద్దరి కన్నా ఎక్కువ ఉన్నా పోటీ చేయొచ్చని చెప్పారు. ఇక, కేంద్రం సహకరించకపోయినా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని కేబినెట్ నిర్ణయించిందన్నారు.



# బిజెపి బీఆర్ఎస్ లు జబర్దస్త్ కామెడీ ని గుర్తుకు తెస్తున్నారు



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 16 హైదరాబాద్ ఈనెల 18 తేదీన బీసి జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర బంద్ కు బిజెపి మరియు బిఆర్ఎస్ లు మద్దతు ఇస్తున్నట్టుగా ప్రకటించాయని వారి ప్రకటనలు జబర్దస్త్ కామెడీని మించిపోయి ఉన్నాయని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. గురువారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహ ముందు బీసీ హక్కుల సాధన సమితి మరియు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ కళ్ళకు నల్లగంతలు కొట్టుకొని నిరసన తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ.బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ తెలంగాణ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆ బిల్లు ఆమోదించకుండా బీసీలకు ద్రోహం చేసిన వారు ఒకపక్క తెలంగాణ స్థానిక సంస్థల రిజర్వేషన్లను 33% నుంచి 22 శాతానికి కుదించి ఘనత వహించిన బిఆర్ఎస్ మరోపక్క కుడి ఎడమ డాల్ కత్తుల లాగా మేము కూడా బంద్ కు మద్దతు ఇస్తామని చెప్పడం హాస్యాస్పదం కాకుండా మరొకటి ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు.ఉవ్వెత్తున సాగుతున్న తెలంగాణ బీసీ ఉద్యమం లో ఇప్పటికే ఒక చీడ పురుగు చేరి ఉద్యమాల్ని పక్కదోవ పట్టిస్తున్నాడని, బీసీల పేరు చెప్పుకొని బీసీలను అడ్డం పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్న అతను.బహిరంగంగా బిజెపి చీఫ్ ముందే చెప్పులతో కొట్టుకొన్న వైనాన్ని సోషల్ మీడియాలో తెలంగాణ రాష్ట్రం మొత్తం చూసిందని ఆయన ఎద్దేవా చేశారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా బిజెపి వారు బీసీలకు తీరని ద్రోహం చేస్తున్నారని బీసీలకు జరుగుతున్న అన్యాయం పట్ల ఎస్సీ ఎస్టీ మైనారిటీలు కూడా మద్దతు ఇవ్వాలని సకల జనులు బీసీలు చేస్తున్న ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని బీసీ ఉద్యమానికి ఇప్పటికే మద్దతు ప్రకటించిన మందకృష్ణ మాదిగకు ఆయన ధన్యవాదాలు తెలియజేస్తూ ఈనెల 18వ తేదీ జరగనున్న తెలంగాణ బంద్ కు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతునిస్తున్నదని ఆయన తెలిపారు.కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య, తెలంగాణ మహిళా సమాఖ్య సూర్యాపేట పట్టణ అధ్యక్షురాలు దేశగాని హేమలత, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడెల్లి శ్రీకాంత్, బత్తిని శ్రీనివాస్ పల్సా రాజు గౌడ్ వాడపల్లి వెంకన్న ఈర్ల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు అధిక రాబడిని ఇస్తున్న ప్రదీప్ పత్తి విత్తనాలు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 16 హైదరాబాద్ కొరికి శాల గ్రామంలో ఆధ్యా సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ ప్రదీప్ పత్తి రకాన్ని గురువారం కొరికి శాల సర్పంచ్ దానవేని రాములు కు చెందిన పత్తి చేను రైతులకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంపెనీ రీజినల్ మేనేజర్ కాస ఉపేందర్ మాట్లాడుతూ ఈ వాతావరణంలో కూడా బెట్టను తట్టుకొని చెట్టుకు60 నుండి 70 కాయలు 50 పూతలు ఉన్నాయని ఆయన అన్నారు ఈ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ రాములు మాట్లాడుతూ ఈ ప్రదీప్ అనే రకము చాలా బాగుంది రైతులు వేసుకుంటే అధిక దిగుబడి పొందవచ్చని ఆయన రైతులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి 276 మంది రైతులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గణేష్ పల్లి సర్పంచ్ యుగేందర్ మరియు పోతుగల్ సర్పంచ్ వీరన్న కురిక్షాల గ్రామ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి మరియు కంపెనీ ప్రతినిధులు వరంగల్ జిల్లా ఏ ఎస్ ఎం బలవంతుల రాజు పరకాల జూనియర్ సేల్స్ ఆఫీసర్ రెడ్డి రాహుల్ మరియు జనగాం జూనియర్ సేల్స్ ఆఫీసర్ రేసు నాగరాజు పాల్గొన్నారు.



## అమ్మ పరివార్ ఆశ్రమంలో జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక గోదావరిఖనిగోదావరిఖని కార్పొరేషన్ ఏరియాస్థానిక 8వ కాలనీకి చెందిన సింగరేణి కార్మికుడు గొట్టే శ్రీనివాస్ కల్పన దంపతుల ఇద్దరు కుమారులు హిమాన్ష్ మరియు రియాన్ష్ ల జన్మదిన వేడుకలు అమ్మ పరివార్ ఆశ్రమంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో చిలుముల నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ పరమ అవధిగా భావించే గత అమ్మ పరివార్ ఆశ్రమ నిర్వాహకుడు మంద నాగరాజు గారు గత 15 సంవత్సరాల నుండి ఎంతోమంది అనాథ పిల్లల్ని చేరదీసి వాళ్లకు విద్యాబుద్ధులు మరియు తల్లిదండ్రులు లేని లోటు తీర్చి ఎన్ని సమస్యలు ఎదురైనా కూడా ఆశ్రమాన్ని ముందుకు తీసుకెళుతున్నాడు మరియు వారి కుమారుడు కరణ్ కూడా తండ్రికి చేదోడువాదోడుగా ఉంటూ ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వర్తిస్తున్నాడని వీళ్లు సమాజంలో ఇంకా ఎంతో మంది అనాథలను చేరదీసి ఆశ్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని నా వంతుగా ఒక అనాథ బాలునికి విద్యకు అయ్యే ఖర్చులు భరిస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలుముల జ్యోతి నాగరాజ్ దంపతులతో పాటు నందిని సూరతేజ్ ఆశ్రమ నిర్వాహకుడు మంద నాగరాజు గారు మరియు కిరణ్ గారు తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 18న బిసి బంద్ విజయవంతం చేయాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 16 హైదరాబాద్ సాధించిన తెలంగాణలో మెజారిటీ జనాభా ఉన్న బీసీలు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావలసి ఉన్నదని,42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం సబబు కాదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ అన్నారు.గురువారం హైదరాబాద్ బీసీ భవన్ లో.జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శ తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య విచ్చేసి మాటల్లాడుతూ బీసీల అన్యాయాన్ని సహిస్తం.కొట్లాడి రిజర్వేషన్ సాధించుకుంటాం కానీ అవమానిస్తే సాహిచం ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత హైకోర్టు స్టే ఇవ్వడం అన్యాయమని ఆగ్రహించారు సుప్రీం కోర్టుకు వ్యతిరేకం భారత దేశ చరిత్రలో ఎన్నికల్లో నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత చరిత్రలో బీసీలపై అన్యాయంగా అడ్డుకుంటున్న అగ్రకులాలు మొట్టమొదటి సారిగా స్టే ఇచ్చారు.బీసీ 42% రిజర్వేషన్ పై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలోని జంతర్ మంతర్ నందు భారీ ఎత్తిన మహా ధర్నా కార్యక్రమాన్ని బీసీలకోసం కేంద్ర ప్రభుత్వంతో పోరాడుతామని అన్నారు అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్కకి రాష్ట్రపతికి నివేదిక సమర్పించి బీసీ 42% ఇస్తూ ఎన్నికల నోటిఫికేషన్ చట్టబద్ధంగా ఇచ్చారు. హర్షించదగ్గ విషయమని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల పక్షపాతిగా ఉన్నారు. అందుకు సుప్రీంకోర్టు ఇచ్చిన స్టే వ్యతిరేకంగా ఈ నెల 18 న తెలంగాణ రాష్ట్రం బంద్ కు పిలుపునిస్తున్నామని బీసీ బిడ్డలు ప్రతి ఒక్కరు బీసీ బందులో పాల్గొనాలని విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జా సత్యం,జాతీయ ప్రధాన కార్యదర్శి అనురాధ, తెలంగాణ మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మ, బీసీ సంక్షేమ సంఘం స్టూడెంట్ వింగ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నిఖిల్,డాక్టర్ ఏం కే రాజేష్,ఏడుకొండలు యాదవ్,శివా యాదవ్,శ్రీనివాస్ యాదవ్,రాజకుమార్ యాదవ్,కుమార్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మధిర మార్కెట్ యార్డులో వెంటనే సిసిఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి..

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్పత్తి సీజన్ ప్రారంభమైన ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదని రైతులు ఆవేదన. మధిర నుండి ఖమ్మం మార్కెట్ కి పత్తిని తీసుకొని వెళ్లాలంటే రైతుకు ఇబ్బందిగా మారిందని వాపోతున్న వైనం.ఇప్పటికే అకాల వర్షాలతో నష్టపోయిన పత్తి రైతులు.పండిన ఆ కాస్త పత్తి కొనుగోలునైన మధిర మార్కెట్ యార్డ్ లో ప్రభుత్వం ఆధ్వర్యంలో సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలని మధిర ప్రాంత రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం





స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 16, (మనసాక్షి గొంతుక):రైతును రాజును చేయాలనే లక్ష్యంతో రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం మండలంలోని నమిలిగొండ, స్టేషన్ ఘన్‌పూర్ పట్టణ పరిధి శివునిపల్లి ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాలలోనే రైతులు ధాన్యం అమ్ముకోవాలని, దళారుల వద్దకు వెళ్లి నష్ట పోవద్దని అన్నారు. మొదటి గ్రేడ్ రకం ధాన్యానికి రూ. 2389, రెండవ గ్రేడ్ ధాన్యానికి రూ. 2369 మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సీజన్లో రైతులకు మద్దతు ధరతో పాటే బోనస్ డబ్బులు కూడా రైతుల ఖాతాలలో వారం రోజుల్లో జమ కానున్నాయని అన్నారు. నమిలిగొండ గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని అందుకు గ్రామస్తుల సహకారం అవసరమని అన్నారు. నమిలిగొండ గ్రామ ప్రధాన రహదారి రోడ్డు వెడల్పు పనులకు ఇప్పటికే 60లక్షలు మంజూరు అయ్యాయని అన్నారు. గ్రామస్తులు అందరు సహకరిస్తే సంక్రాతి నాటికీ ఆ 60లక్షలతో పాటు 60లక్షలు మంజూరు చేసి మొత్తం 1కోటి 20లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో వెంకన్న, డిఆర్ డివో వసంత, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడివో ఉమాదేవి, ఏఈవో, డిపిఎం, ఎపిఎం, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల బందు సంపూర్ణ మద్దతు



మన సాక్షి గొంతుకన్యూస్: మంచిరియల్బీసీలకు 42 శాతం రిజర్వేషన్లసాధనకై ఈనెల 18న జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ కు తెలంగాణ మెడికల్ ప్రైవేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్సంపూర్ణ మద్దతు తెలుపుతుంది అనిరాష్ట్ర అధ్యక్షులు తీగల శ్రీనివాస్ రావు ప్రకటించారు. గురువారం మంచిర్యాల లో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు రావాల్సిన న్యాయమైన రిజర్వే షన్ల వాటా సాధనలో ప్రైవేట్ మెడికల్ ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా బంద్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టులో సానుకూల నిర్ణయం వచ్చేలా అడ్డంకులన్నిటిని అధిగమించే విధంగా అవసరమైతే పార్లమెంట్ లో చట్టం అయ్యేలా కాంగ్రెస్,బిజెపి ప్రభుత్వాలుతన వంతు పాత్ర పోషించాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి సీఎం రేవంత్ రెడ్డిని ఈ విషయంలో అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన రిజర్వేషన్ల వాటాకు మద్దతుగా సుప్రీంకోర్టుకు అఫిడవిట్ ఇచ్చే విధంగా బీజేపీ నేతల చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.



# కాలనీలో క్షేత్ర సాయి పరిశీలన చేస్తాం:

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): కాలనీలో క్షేత్రస్థాయి పరిశీలన చేస్తామని కమిషనర్ యోగేష్, విద్యుత్ అధికారి ప్రదీప్ అన్నారు. శంకర్పల్లి మున్సిపల్ పరిధి క్రిస్టల్ వెంచర్ కాలనీలో ఉన్న సమస్యలను తీర్చాలని గురువారం కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్, ఏఈలను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గుంతల మయమైన పాత సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, వీధి దీపాలు, ఓల్టేజీ సమస్య, నూతన ట్రాన్స్ ఫారం ఏర్పాటు, కుక్కల బెడద, రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కల తొలగింపు, వంటి సమస్యలను తీర్చాలని కాలనీవాసులు అధికారులను కోరారు. విడతలవారీగా కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు తెలియజేశారు. కార్యక్రమంలో విట్టలయ్య, ప్రతాప్ రెడ్డి, మర్పల్లి అశోక్, వరకుమార్, ప్రశాంత్, శ్రీశైలం గౌడ్, లీలప్రసాద్, రామచంద్రయ్య, విట్టల్ రెడ్డి, నర్సింలు ఉన్నారు.

### నత్త నడకన మల్లాపురం వెళ్లేదారి

# కంకలవాగు బ్రిడ్జి పనులు



వెంకటాపురం అక్టోబర్ (16) మన సాక్షి గొంతుక రిపోర్టర్ : ములుగు జిల్లా,వెంకటాపురం మండల కేంద్రంలో,గత రెండు సంవత్సరాలు నుండి కంకలవాకు బ్రిడ్జి పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులను గత రెండు సంవత్సరం నుంచి నిలిపివేయడం జరిగింది. కారణాలు ఏవైనా కానీ ప్రజలకి గత రెండు సంవత్సరాల నుండి రాకపోకలు చాలా దుర్భరంగా మారాయి. వాహనాలు పోవడానికి ఇబ్బందిగా మారింది. వ్యవసాయదారులు కూలీలు నడుముల లోతు నీళ్లలో నుంచి దాటవలసిన పరిస్థితి ఇదిలా ఉండగా కర్రవాని గుప్ప మల్లాపురం పాలెం ప్రాజెక్టుకు వెళ్ళు ప్రధాన రహదారి గత రెండు సంవత్సరాల నుంచి ఈ విధంగా ఉంటే వాళ్లు ఎన్ని ఇబ్బందులు పడుతుంటారు. అనేది మీకు తెలియదా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారు, కాంట్రాక్టర్ ని ప్రశ్నిస్తే నిధుల విడుదల కాలేదు నన్నేం చేయమంటారు. నిధులు విడుదల చేయండి పని పూర్తి చేస్తాను. అని బహాటంగానే చెప్తున్నారు. మాకు అప్పులు ఇచ్చే పరిస్థితి లేదు అని చెప్తున్నారు. ఇలా ఎన్ని రోజులు రైతులు అవస్థలు పడాలి గవర్నమెంట్ ఇకనైనా నిధులు మంజూరు చేసి ఆ పనులని వేగవంతం చేసి బ్రిడ్జి నిర్మించే విధంగా కృషి చేయాలని ప్రజలు వేడుకుంటున్నాను అధికారులను అడిగిన నిర్లక్ష్య సమాధానం తప్ప పూర్తయ్యే విధంగా ఏం చర్యలు తీసుకోవడం లేదు. ఓ కలెక్టర్ సారు ఇకనైనా మా ఇబ్బందులు చూసి పరిష్కరించండి.

# రోడ్డు ప్రమాదంలో తిమ్మాపూర్ నివాసి మృతి.




మన సాక్షి గొంతుక న్యూస్: రామకృష్ణపూర్రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రైస్ట్ స్కూల్ దగ్గర15/10/2025. రోజున రాత్రి సుమారుగా 08:00 గంటలకు మంచిర్యాల నుండి మందమర్రి వైపు వెళ్లే నేషనల్ హైవే రోడ్డుపై భీమా సుధాకర్,, తండ్రి పేరు నరసయ్య ,వయస్సు ,65 సంవత్సరాలు,కులము:-మున్నూరుకాపు,వృత్తి:-బిజినెస్, నివాసం:-తిమ్మాపూర్లి అను వ్యక్తి తన సొంత అపార్ట్మెంట్ లోని గణేష్ కిరాణం షాపు పని మీద వెళ్లినాడని,పని ముగించుకొని తిరిగి తన ద్విచక్ర వాహనం మీద ఇంటికి తిరిగి వస్తుండగా, అదే సమయంలో మంచిర్యాల వైపు నుండి బెల్లంపల్లి వైపునకు వెళ్తున్న ఒక ఆటో దాని డ్రైవర్ అతివేగంగా,అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి ఆటోతో ఢీ కొట్టగా భీమా సుధాకర్ కింద పడిపోయినాడనీ,ఇట్టి ఆక్సిడెంట్ విషయం తెలిసిన వెంటనే వరుసకు బాబాయ్ అయినటువంటి భీమా నగేష్ వచ్చి తన కారులో సుధాకర్ ను చికిత్స కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రిలోని డాక్టర్ పరిశీలించి సుధాకర్ మరణించాడని నిర్ధారించగా,మృతుని బాబాయ్ అయినటువంటి భీమా నగేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

# కాసిపేట 1 గని ముందు బిజెపి నిరసన





మన సాక్షి గొంతుక న్యూస్: కాసిపేట కాసిపేట మండలం ముత్యంపెల్లి చిన్న ధర్మారం కాసిపేట గ్రామాల్లో నీటి సమస్య గురించి బిజెపి మండల అధ్యక్షులు సూరం సంపత్ కుమార్ కాసిపేట1 గని ముందు మహిళలు గ్రామస్తులు యువకులతో ఖాళీ బిందెలతో గేటు ముందు నిరసన తెలుపడం జరిగింది సూరం సంపత్ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా గ్రామపంచాయతీలో ఎన్నోసార్లు మొరపెట్టుకున్న పని కాదవడం లేదు గ్రామపంచాయతీలో నిధులు కొరత కాంగ్రెస్ ప్రభుత్వం అధ్వాన పరిస్థితిలో ఉంది గ్రామాల్లో ఉన్న నాయకులు కనీసం పట్టించుకునే పరిస్థితిలో లేరు కాసిపేట ,ముత్యం పెల్లి ,చిన్న ధర్మారం గ్రామాల్లో భూగర్భ జలాల్లో నీరు లేకపోవడం వల్ల బోరు పడని పరిస్థితి ఉంది సింగరేణి ఇస్తున్న నీరు ఫిల్టర్ చేయకపోవడం వలన ప్రజలు చర్మ వ్యాధులు ఆరోగ్య సమస్యలు ఏర్పడే పరిస్థితి కనిపిస్తుంది తక్షణమే నీటి సౌకర్యం కల్పించాలని సింగరేణి అధికారీ అదనపు మేనేజర్ నిఖిల్ అయ్యార్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది సింగరేణి యాజమాన్యం సానుకూలంగా స్పందించి మూడు రోజుల్లో సమస్యను పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు భాకి కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18 న రాష్ట్ర బంద్ విజయవంతం చేయండి



జగిత్యాల జిల్లా అక్టోబర్ 16 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల కేంద్రంలో గురువారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరుగంటి భార్గవ రామ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 18వ తేదీ నాడు బిసి జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర బంద్ ఉన్న సందర్భముగా గొల్లపెల్లి మండల కేంద్రంలో కూడా సంపూర్ణ బంధు పాటించాలని సమావేశంలో నిర్ణయించినారు ఇట్టి సమావేశానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన జగిత్యాల జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ అధ్యక్షులు మానాల కిషన్ నాయి,ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గంగారం మాదిగ, జిల్లా రజక సంఘం అధ్యక్షులు నారాయణ, జ్యోతిబాపూలే విగ్రహానికి పూల మాల వేసి అనంతరం సమావేశంలో మాట్లాడుతూ గత 78 సంవత్సరాల నుండి బీసీలు అన్ని రకాలుగా వెనుకబడి ఉన్నారు ప్రస్తుతం 42 శాతం రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో కొందరు రిజర్వేషన్ల వ్యతిరేకులు హైకోర్టులో మరియు సుప్రీంకోర్టులలో కేసులు వేసి బీసీలకు జనాభా ప్రతిపాదికను రావాల్సిన రిజర్వేషన్ల హక్కులను అడ్డుకుంటున్నారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నైన్త్ షెడ్యూల్ లో పెట్టి పార్లమెంటులో రాజ్యసభలో ఆమోదించి బీసీలకు జనాభా ప్రకారం గా 65% ఉన్న వారికి 65 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని బీసీ జేఏసీ తరఫున డిమాండ్ చేస్తున్నాం అలాగే రిజర్వేషన్ల సాతాన్ని 50 శాతం ఉన్నదాన్ని వివిధ వర్గాలకు జనాభా కులగలను చేసి వంద శాతం పెంచి రిజర్వేషన్ల ప్రక్రియను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరచాలని ఇట్టి సందర్భంగా కోరుతున్నాం అలాగే సంచార జాతులకు ఎంబీసీ కులాలకు రిజర్వేషన్లలో వారి వారి జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించాలి , విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో బీసీలను అనగా దక్కుతున్న విధానాన్ని ఈ సందర్భంగా ఖండిస్తున్నాం ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్లు తెరిచి ఉధృతమైతున్న బీసీ ఉద్యమాన్ని చూసిన రిజర్వేషన్లను వంద శాతానికి పెంచి అందులో బీసీలకు 60 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ఈ సమావేశం సందర్భంగా ప్రభుత్వాని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మానాల కిషన్ నాయి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గంగారం రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓరగంటి భార్గవరాం గొల్లపెల్లి మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బంగుడపు తిరుపతి కాళ్ల రాజయ్య ముదిరాజ్ ఇలవేణి జలపతి ముదిరాజ్ శ్రీపతుల శంకరయ్య ముదిరాజ్ ఎలివేణి గంగయ్య ముదిరాజ్ చెవుల మద్ది హనుమాన్లు సాన స్వామి కందుకూరి తిరుపతి రాగల శ రాగల శంకర్ రజక రజక నాయి బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు ఎనగందుల అశోక్ విజయకుమార్ శేఖర్ రఘు సుందర్ తిరుమలేష్ ఎనగందుల లక్ష్మీరాజ్యం పొలాస మల్లయ్య రాజు శంకర్ గంగన్న. మిల్కూరి నరసయ్య ఈర్ల తిరుపతి కురుమ నాగపూర్ మహేష్ కుమ్మరి బాలే అశోక్ మాదిగ.. బెస్త బానయ్య ఏరా వేణి మల్లేష్. ఆవుల మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధిపై రైతులకు అవగాహన




జగిత్యాల జిల్లా అక్టోబర్ 16 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్) గొల్లపెల్లి మండలం రంగాధమునిపల్లి గ్రామంలో పశువుల గాలికుంటు వ్యాధిపై పశు వైద్యాధికారి.డాక్టర్ డీ రవీందర్ బివిఎస్సి. ఎహెచ్ రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాగ్రామం లోని పశువులకి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసారుఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ డీ రవీందర్ మాట్లాడుతూ గాలి కుంటు వ్యాధి ఒక అంటువ్యాధి ,ఇది పికర్నా వైరస్ వల్ల సోకుతుంది. ఈ వ్యాధి సోకడం వల్ల మరణాల శాతం తక్కువ అయినప్పటికీ పశువుల్లో ఉత్పదాకా శక్తి, పునరుత్పత్తి సమర్థ్యం తగ్గిపోవడమే కాకుండా పాడి రైతులు తీవ్రంగా ఆర్థిక నష్టం చూస్తారు.తీవ్రమైన జ్వరం వచ్చి పశువులు నీరసించిపోతాయి .నోట్లో మరియు గిట్టల మధ్యల బొబ్బలు ఏర్పడి అవి 24 గంటలలో చితికిపోయి పొక్కులు పుండ్లు గా మారి నొప్పివలన పశువులు మేత మరియు నీరు తీసుకోక నీరసం వచ్చి చనిపోతాయి .నోటి నుండి చోంగ కారుతుంది .పాల దిగుబడి గననీయంగా తగ్గిపోతుంది .గిట్టలలో పుండ్ల వలన ఎద్దులు వ్యవసాయ పనులు చేయలేవు. .వ్యాధి సోకిన ఆవులు ,గేదెల పాలు తాగిన దూడలు మరణించే అవకాశం ఉంది కావున రైతులు .పశువుల పాక ని శుభ్రంగా ఉంచాలి 4 నెలలు దాటిన దూడలకు పెద్ద పశువులకి చుడి పశువులకి ఏడాదికి రెండుసార్లు అనగా 6నెలలకిఒకసారి గలీకుంటువ్యాధినివారణ టీకాలు ఇప్పించాలి. అని తెలిపారు ఈ కార్యక్రమంలోపశు వైద్య సిబ్బంది రాజశ్రీ వి ఏ రవీందర్ వి ఏ పబ్బ నర్సయ్య ఓఎస్ నిశాంత్ ఓఎస్ రైతులు తదితరులు పాల్గొన్నారు

మన సాక్షి
గొంతుక
శుక్రవారం17అక్టోబర్2025

# 18న రక్తదాన శిబిరం ను విజయవంతం చేయండి



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ పోలీస్ అమర వీరులు దినోత్సవం సందర్భంగా బోనకల్ పోలీస్ వారి సహకారంతో ఆశ్రయసేవా సొసైటీ ఆధ్వర్యం తలసేమియా వ్యాధి తో బాధపడుతున్న చిన్నారుల కొరకు 18వ తేదీ శనివారం నాడు ఖమ్మం రోడ్ బోనకల్ నందు మండల పరిషత్ కార్యాలయం కటకం శ్రీనివాసరావు కాంప్లెక్స్ దగ్గర ఏర్పాటు చేస్తున్న రక్తదాన శిబిరం ను విజయవంతం చేయగలరని బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలసేమియా వ్యాధి తో బాధపడుతున్న చిన్నారుల కు ప్రతి 15రోజులకు ఒకసారి రక్త మార్పిడి చేయాల్సి వస్తుంది,అలా మార్పిడి చేయలేని పక్షంలో చిన్నారులు చనిపోయే ప్రమాదం ఉన్నది కాబట్టి ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో రక్తదానం చేసి చిన్నారులకు జీవితాన్ని ప్రసాదించాలని,మండలంలోని అన్ని గ్రామాల యువత పాల్గొని రక్త దానం చేసి ఈ కార్యక్రమం ను విజయవంతం చేయగలరని ఆయన అన్నారు.

# స్లాబ్ దశకు చేరుకున్న ఇందిరమ్మ ఇళ్లు,





మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారు సిలివేరు స్రవంతి కి సంబంధించిన ఇంటికి స్లాబ్ వర్క్ చేయనున్నారు.దానికి ముందుగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మరియు మత్కేపల్లి నామవరం మార్కెట్ ఛైర్మన్,చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు కొబ్బరి కాయ కొట్టి పనిని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంభం వీరభద్రం,మాజీ ఉపసర్పంచ్ వెచ్చ మంగయ్య, కాంగ్రెస్ నాయకులు ముత్తినేని వెంకటేశ్వర్లు,సిలివేరు చిన్న వెంకటి(మేస్త్రి),సిలివేరు వీరబాబు(మేస్త్రి),మంద జగ్గయ్య (సెంట్రీగ్ మేస్త్రి),సిలివేరు చిన్న వీరబాబు,జల్ల శ్రీను,సిలివేరు శంకర్,సిలివేరు వెంకటేశ్వర్లు, శ్రీను( మిల్లర్ మేస్త్రి, నామవరం), గ్రామ పెద్దలు దూశర్ల సోమయ్య, కొనపర్తి కాంతాచారి, కారింగుల లింగ మూర్తి, ఉల్లి కృష్ణమాచారి, సిలివేరు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో కొనసాగుతున్న నామినేషన్ల పర్వం...




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 16 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం మొత్తం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో గురువారం రోజు కొత్తగా 16 నామినేషన్లు నమోదయ్యాయి. నువ్వా నేనా అన్నట్లు నామినేషన్ల పర్వం కొనసాగుతుంది. ప్రధాన పార్టీలతో పాటు ఇండిపెండెంట్ లు పోటీ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఇప్పటివరకు 56 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరాం మీడియాకు వెల్లడించారు. నాలుగు రోజుల్లో 46 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా మొత్తం ఇప్పటివరకు 56 నామినేషన్లు దాఖలు అయ్యాయి అని సాయిరాం వెల్లడించారు. పెద్ద మొత్తంలో ఇండిపెండెంట్ ల నామినేషన్ల పర్వం కొనసాగుతుంది. ఇది ఇలా ఉండగా ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులకు కొత్త తలనొప్పి పట్టుకుంది. ఇక్కడ ఓటు వేసేందుకు నియోజకవర్గ ప్రజలు పెద్దగా ఆసక్తి చూపడం లేదని ఇది ఈ సారే కాదని నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడినప్పటి నుండి పోలింగ్ శాతం తగ్గుతుందని ఇప్పటివరకు మూడుసార్లు ఎన్నికలు జరిగాయి.2014 లో 56 శాతం 2018 లో 47.58 శాతం 2023 లో 45.59 శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలియజేస్తున్నారు. అంటే పది సంవత్సరాలలో దాదాపు పది శాతం పోలింగ్ శాతం పడిపోయింది మరి ఈసారి ఉప ఎన్నికల్లో ఎంత శాతం ఓటింగ్ నమోదు అవుతుందో వేచి చూడాలి.

# 18న జరిగే ఖమ్మం జిల్లా బంద్ విజయవంతం చేయాలని



తిరుమలాయపాలెం అక్టోబర్ 17 //మన సాక్షి గొంతుక//బిసి జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బి సి రిజర్వేషన్లను రక్షించుకోవడమే ధ్యేయంగా బీసీ జేఏసీ పిలుపు మేరకు అక్టోబర్ 18 న తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని, ప్రతి ఒక్క బీసీ బిడ్డ బందులో పాల్గొని మన ఐక్యతను చాటి చెప్పాలని మన రిజర్వేషన్లు మనం సాధించుకునే అంతవరకు పోరాటం చేయాలని కోరుతున్నాం అదేవిధంగా రాష్ట్ర జేఏసీ చైర్మన్ వర్కింగ్ చైర్మన్ ఆర్ కృష్ణయ్య జాజులా శ్రీనివాస్ గౌడ్ అన్ని పార్టీల అధ్యక్షులను కలిసి బందుకు మద్దతు కొరడం జరిగింది కాంగ్రెస్ సిపిఐ, సిపిఎం, న్యూడెమోక్రసీ, తెలంగాణ జన సమితి, బిజెపి బిఆర్ఎస్ ఇన్ని పార్టీల మద్దతు ప్రకటించడం జరిగింది అదేవిధంగా ఖమ్మం జిల్లాలో కూడా అన్ని పార్టీలు సహకరిస్తాయని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కూడా పాల్గొని 18న జరిగే బంద్ విజయవంతం చేయాల్సిందిగా ఈ సంఘం మండల అధ్యక్షులు మేకల సైదులు యాదవ్ తెలిపారు



# మార్నింగ్ వాక్ లో బీర్ల ఐలయ్య

అక్టోబర్ 16 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో మార్నింగ్ వాక్ లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఈ సందర్భంగా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి,పలు సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని అధికారులకు తెలిపారు,గ్రామంలో వాటర్ ప్లాంట్ ప్రారంభించారు,గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు,అనంతరం కూరెళ్ళ,లింగరాజు పల్లి లో పిఏసిఎస్ ధాన్యం కొలుగోలు కేంద్రాలని ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,మాజీ ఎంపీపీ తండా మంగమ్మ,మాజీ జెడ్పిటిసి నరేందర్ గుప్తా,పిఏసిఎస్ చైర్మన్ శేఖర్ రెడ్డి,ఆత్మకూరు మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పల్లెర్ల గ్రామ శాఖ అధ్యక్షులు నల్లారెడ్డి,మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి,తదితరులు పాల్గొన్నారు,



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

అక్టోబర్ 16 మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)కామునిగూడెంకి చెందిన లోడి బాలమ్మ అనారోగ్యంతో మృతి చెందారు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు,అనంతరం శాసన సభ్యులు,ప్రభుత్వ విప్,బీర్ల ఐలయ్య ప్రేరణతో,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5,000/- అందజేశారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,జిల్లాల శేఖర్ రెడ్డి,పోతగాని మల్లేశం,నోముల వెంకట్ రెడ్డి, నాయకులు ఎద్దు వెంకన్న, ముత్యాలు,స్వామి, పెంటయ్య,మధు,భాస్కర్, మల్లేష్,నరేష్,శ్రీనివాస చారి, వెంకన్న,రాము,నరేష్ తదితరులు పాల్గొన్నారు,



# ఎంబీబీఎస్ లో సీటు సాధించిన రాజేష్ కు సన్మానం

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ఎర్రుపాలెం మండలం బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన తోటపల్లి బిక్షాలు కుమారుడు తోటపల్లి రాజేష్ ఎంబీబీఎస్ లో కరీంనగర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ నందు సీటు సాధించిన సందర్భంగా నవతరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో నవతరం గౌరవ అధ్యక్షులు దోమందుల సామేలు,నవతరం అధ్యక్షులు కోటా లోకేష్,నవతరం ప్రధాన కార్యదర్శి మేకల రమేష్,నవతరం సభ్యులు కుంపటి శ్రీనివాసరావు,కొర్లపాటి శ్రీనివాసరావు,కొర్లపాటి వెంకటేశ్వర రావు,మారపాక బాబురావు, బాలరాజు,కొర్లపాటి యోహాను మరియు వివిధ హొదాలలో ఉన్న గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా ఆత్మ కమిటీ చైర్మన్ జన్మదిన వేడుకలు




తిరుమలాయపాలెం అక్టోబర్ 17 //మన సాక్షి గొంతుక //తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గురువారం తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి ఆత్మీయుడు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ముందుగా మహిళల కోలాటాలు నృత్యాలతో ఆకర్షనీయంగా కనిపించాయి మండలం లోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున అభిమానులు నాయకులు హాజరయ్యారు అనంతరం అభిమానుల నడుమ అక్కడికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చావా చిన్న వెంకటేశ్వరరావు చేతుల మీదగా కేక్ కట్ చేసి అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి స్వీట్లు పంచారు జై శివన్న అనే నినాదం తో మండలంలో పండగ వాతావరణం నెలకొంది హరే శ్రీనివాస్ మహిళా కోలాట బృందం మాస్టర్ శ్రీకాంత్ కన్న కోలాట బృందం నిర్వహించిన కార్యక్రమం ప్రజలను ఆకట్టుకుంది ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ మద్దెలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ బత్తుల రవికుమార్ సొసైటీ డైరెక్టర్ జడల రమేష్ తాటికొండ కిరణ్ సిరిగద్దె ఉపేందర్ గుగ్గిళ్ళ అంబేద్కర్ కో ఆప్షన్ షేక్ సైపుద్దీన్ పొట్ల కిరణ్ మాజీ సర్పంచ్ సంద్ర వెంకన్న పత్తి నాగేశ్వరరావు మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ వెన్నం సుధాకర్ రెడ్డి సోమనబోయిన మహేష్ తిమ్మిడి వెంకట్ జాల. కిరణ్ చామకూరి శ్రీనివాస్ దొడ్డ గురవయ్య షేక్ సలీం షేక్ సైదా ఇమామ్ గుగులోత్ గణేష్ బానోతు రాజేష్ గుగులోత్ వీరన్న యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్ బత్తుల రమేష్ తురక వేణు కర్నాటి శ్రీను గూడూరు ఉమామహేశ్వర్ రాయిండ్ల సుందరయ్య కొండమీది సాయి పిడియాల నవీన్ భాస్కర్ కొలిచలం వెంకటేశ్వర్లు వివిధ గ్రామాల నుంచి వచ్చిన అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్ట్ కార్మికులకు పదోన్నతులు కల్పించాలని

మన సాక్షి గొంతుక గోదావరిఖని రామగుండం ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ యూనియన్ తరపున మెమోరాండం అందజేసిన అనంతరం యాదగిరి సత్తయ్య అధ్యక్షులు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పదోన్నతులు కల్పించాలని అన్ స్కిల్డ్ లో పనిచేస్తున్న కార్మికులకు సెమి స్కిల్డ్ ఇవ్వాలని సెమి స్కిల్డ్ లో పనిచేస్తున్న కార్మికులకు స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని, స్కిల్డ్ లో పనిచేస్తున్న కార్మికులకు హైలీ స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసినారు.
పాల్గొన్న నాయకులు గుండెబోయిన భూమయ్య, చిగురు లక్ష్మణ్, గొడుగు సమ్మయ్య, గూడెపు వినోద్, సుంకరి సురేష్, సాయి భరత్, భూసారపు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# 18 బీసీ సంఘాల జేఏసీ బంద్‌కు ఏఐటియుసి మద్దతు



రంగారెడ్డి జిల్లా, అక్టోబర్ 16(మన సాక్షి గొంతుక)బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్‌తో బీసీ సంఘాల జేఏసీ పిలుపునిచ్చిన ఈనెల 18వ తేదీ తెలంగాణ బంద్‌కు ఏఐటియుసి మద్దతు ప్రకటించింది. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం జరుగుతున్న ఈ పోరాటం న్యాయమైనదని, సామాజిక సమానత్వం కోసం అన్ని వర్గాలు ఐక్యంగా నిలవాలని ఏఐటియుసి, సిపిఐ రాష్ట్ర నాయకుడు పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు.పర్వతాలు మాట్లాడుతూ ం "బీసీల జనాభా ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న డిమాండ్ న్యాయమైనది. విద్య, ఉద్యోగాలు, రాజకీయాలు, శాసన రంగం ం ప్రతి రంగంలోనూ జనాభా నిష్పత్తి మేరకు వాటా రావాలి. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. అయితే, ఇప్పటికీ ఆ హామీ అమలు కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలి," అని పర్వతాలు పేర్కొన్నారు.అదేవిధంగా, దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం కల్పించాలన్న డిమాండ్‌ను కూడా ఏఐటియుసి మద్దతు ఇస్తోందని ఆయన తెలిపారు."బీసీలకు రిజర్వేషన్లు అనేది మేం అడుగుతున్న ఉపకారం కాదు ం అది రాజ్యాంగ హామీ. సామాజిక న్యాయం కోసం ఏఐటియుసి పోరాటం ఆగదు. ఈనెల 18న జరగబోయే బంద్ విజయవంతం కావడానికి రాష్ట్రవ్యాప్తంగా మా కార్యకర్తలు, నాయకులు అందరూ పాల్గొని మద్దతు ప్రకటించాలి," అని పర్వతాలు పిలుపునిచ్చారు.

# అబ్దుల్ కలాం జాతీయ అవార్డు అందుకున్న డా.జేరిపోతుల పరశురామ్

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్/హైదరాబాద్: రవీంద్రభారతిలో మాజీ రాష్ట్రపతి డా.ఎపిజె అబ్దుల్ కలాం గారి 94 వ జయంతి సందర్భంగా



సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా జేరిపోతుల పరశురామ్ చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి రిటైర్డ్ జడ్జి యన్.మాల్యాద్రి,అడిషనల్ డీసీపీ రాందాస్ తేలావత్,హైకోర్టు న్యాయవాది నాగుల శ్రీనివాస్,సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ చైర్మన్ పరమేశ్వరి మీనగ గోపి బోయ అబ్దుల్ కలాం జాతీయ ఐకాన్ అవార్డు అవార్డును ప్రధానం చేశారు.ఈ సందర్భంగా రిటైర్డ్ జడ్జి యన్ మాల్యాద్రి మాట్లాడుతూ డా జేరిపోతుల పరశురామ్ విద్యార్థి దశ నుండి విద్యార్థి,యువజన, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షునిగా కళావేదిక అభివృద్ధి సేవ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎన్నో అవార్డులను అందుకున్నాడు.ఇప్పుడు కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షునిగా ఉద్యమం అభినందనీయం ఆర్బీఐ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని దేశవ్యాప్తంగా ఉద్యమం చేస్తున్న డాక్టర్ జేరిపోతుల పరశురామ్ కు నా చేతుల మీదుగా అవార్డు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉంది ఇదే స్ఫూర్తితో ముందుకు పోవాలని ఆయన కొనియాడారు.అవార్డుకు ఎంపి చేసిన సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ అవార్డు నాకు రావడం వల్ల సమాజం పట్ల నాకు ఎంతో బాధ్యతను పెంచిందని అంబేద్కర్ ఆశయ సాధన,సామాజిక న్యాయమే ధ్యేయంగా పనిచేస్తానని డాక్టర్ జేరిపోతుల పరశురామ్ అన్నారు

# 18 నా బీసీ సంఘాల జేఏసీ బంద్ పిలుపుకు మద్దతు ప్రకటిస్తున్నాం



రంగా రెడ్డి జిల్లా బ్యూరో.మన సాక్షి గొంతుకబీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ ఈనెల 18వ తేదీ బంద్ కార్యక్రమానికి లంబాడి హక్కుల పోరాట సమితి మద్దతు తెలియజేస్తుంది. సామాజిక న్యాయం సకల రంగాల్లో న్యాయం జరగాలని మేము ఎంత మంది మాకు అంత వాటా జనాభా తమాషా ప్రకారం ప్రతి ఒక్కరికి రావాలని విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో శాసన రంగాల్లో ప్రతి ఒక్కరి వాటాను ఎవరికి వారు పంచాలని అభిప్రాయాన్ని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ భావిస్తుంది వారి న్యాయమైన డిమాండ్ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లు ప్రకటించి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల అవుతున్న రిజర్వేషన్లను ఇప్పటివరకు అమలు చేయకపోవడంతో ఒకపక్క చేస్తున్నట్టే నటించి మరోపక్క కోర్టులో స్టేలు వచ్చే విధంగా ప్రోత్సహిస్తూ బీసీలను మోసం చేసే కుట్ర ఏదైతే జరుగుతుందో దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు చట్టసభల్లో రిజర్వేషన్లు రావాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వ తేదీన బీసీ సంఘాల జేఏసీ ఏదైతే బంధు కాలు ఇచ్చిందో దాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి కార్యకర్తలు నాయకులు రాష్ట్రవ్యాప్తంగా పాల్గొని మద్దతు తెలియజేయాలని పిలుపునిస్తున్నాం..



# బాలాజీ టూర్ గ్రూప్ మహిళలను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్సీ కవిత

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:సమస్యాత్మక ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్ లోని పహేల్గంలో బతుకమ్మ ఆడిన బాలాజీ టూర్ గ్రూప్ మహిళలను మరియు వారి కుటుంబ సభ్యులను తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు గౌరవ ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత ఘనంగా సన్మానించారు .అనంతరం వారికి తెలంగాణ రుచులతో కూడిన వంటకాలను సిద్ధం చేసి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు..ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ పహేల్గాం వెళ్లాలంటేనే భయపడే ప్రస్తుత పరిస్థితులలో,ఎలాంటి భయం లేకుండా ధైర్యంగా వెళ్లి, అక్కడ బస చేసి,అక్కడ స్థానిక పూలను సేకరించి బతుకమ్మ పేర్చి సద్దుల బతుకమ్మ ఆడటం అనేది చాలా గొప్ప విషయమని కొనియాడారు..ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నుండి బుర్ర రమేష్ లలిత, శివగారి కిరణ్ కుమార్ రజిని, జంగిటి గుణవర్ధన్ పద్మ, మరియాల రమేష్ మంజుల, పాశికంటి యాదగిరి సుజాత,భోంపల్లి సంతోష్ సుజాత,బుక్క ప్రవీణ్ రుక్మిణి, బిట్ల మల్లేశం జయశ్రీ, విజయ్ ఉమాదేవి,అజ్మీర బీమా సరిత,గైని శంకర్ ఉపేంద్ర, దేశబోయిన రామన్న గీతాంజలి,పసునూరి సోమరాజు మంజుల,పొట్టబతిని భాస్కర్ శైలజ,కొండ శ్రీనివాస్ శ్రీదేవి,అంకం రవీందర్ లక్ష్మీ,చాడ రవి వనజ, నాగభూషణం మమత,యాకయ్య సుజాత,దోసపాటి శ్రీనివాస్ శ్రీలక్ష్మి, ఉప్పుగల్లా శ్రీనివాస్ విజయలక్ష్మి,రాగి సురేష్ కవిత దంపతులు పాల్గొన్నారు.




# శ్రమదానంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో ఏడు రోజుల పాటు ప్రత్యేక శిక్షణ శిబిరం రాయపోల్, మంద గూడెం గ్రామంలో శ్రమదానం కార్యక్రమాలు నిర్వహించారు. నాలుగో రోజున ప్రత్యేక శిబిరంలో పరిసరాల పరిశుభ్రతతో పాటు పాఠశాల ప్రాంగణంలో ఉన్న గడ్డి మొక్కలను తొలగించారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి జాతీయ సేవా విభాగం జెండాను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా బల్వంత్ రెడ్డి మాట్లాడుతూ ఏడు రోజుల క్యాంపులో కళాశాల విద్యార్థులు గ్రామంలో శ్రమదానం తో పాటు పరిసరాల పరిశుభ్రం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా విభాగము అధికారులైన డాక్టర్ ఎస్ రమేష్, డాక్టర్ సిహెచ్ రాకేష్, భవాని తో పాటు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ పంచాయతీ కార్యదర్శి తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్రఉపాధ్యక్షులుగా డి కిషన్ ఎన్నిక



మన సాక్షి గొంతుక ప్రతినిధి తుర్కయంజాల్:తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తుర్కయంజాల్ మున్సిపల్ పట్టణానికి చెందిన సిఐటియు కార్మిక నేత డి కిషన్ ఎన్నికయ్యారు.అక్టోబర్ 14, 15వ తేదీల్లో తుర్కయంజాల్ మున్సిపల్ లో జరిగిన యూనియన్ రాష్ట్ర ఐదవ మహాసభల్లో రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటీ నుండి ప్రతినిధులుగా వచ్చిన 500 మంది కార్మిక నేతలు నూతన రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ గా 31 మందితో కలిపి 130 మందిని యూనియన్ రాష్ట్ర నూతన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా నుండి నూతన రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కిషన్ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ అనేక సంవత్సరాలుగా కార్మిక సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు మహాసభ ప్రతినిధులందరికీ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కార్మిక సమస్యలపై మరింత బాధ్యతగా, అలుపెరగని పోరాటాలకు, ఉద్యమాలకు శ్రీకారం చుడతానని, నిరంతరం కార్మికులకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాడుతానన్నారు. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలో 15 మున్సిపాలిటీలు మూడు మున్సిపల్ కార్పొరేషన్లలో పనిచేస్తున్న సుమారు 3000 మంది ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయల అమలుకై జిల్లాలో ఉన్న మున్సిపల్ కార్మికులందరినీ సంఘటితం చేసి పోరాటాలను ఉధృతం చేస్తానన్నారు. అదేవిధంగా పెరుగుతున్న జనాభా విస్తరిస్తున్న కాలనీలలో విధులు నిర్వహించేందుకు ఇటీవల కాలంలో అన్ని మున్సిపాలిటీల్లో కాంట్రాక్టు పేరుతో కొత్త కార్మికులను తీసుకొని వారికి సరైన వేతనాలు ఇవ్వకుండా ఎలాంటి చట్టాలు అమలు చేయకుండా వారి శ్రమను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కొత్త పాత అనే తేడా లేకుండా కార్మికులందరికీ సమాన హక్కులు కల్పించాలని అన్నారు. జిల్లాలో తీవ్ర సమస్యగా ఉన్న ఈ స్థానిక సమస్యపై పోరాడుతానన్నారు. కార్మికులందరికీ వారాంతపు సెలవులతో పర్మినెంట్ కార్మికుల వలె సహజంగా ఉన్న సెలవులు కూడా ఇవ్వాలని, చట్టబద్ధంగా రావలసిన ఈఎస్ఐ, ఈపీఎఫ్, బోనస్, గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం భవిష్యత్తు పోరాటాలను నిర్మిస్తామని, తద్వారా రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ రంగంలో బలమైన కార్మిక సంఘంగా సిఐటియు ను అభివృద్ధి చేస్తామని అన్నారు.




# జాతీయ సేవా పథకం బాలికల విభాగం ప్రత్యేక శిబిరం

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి జాతీయ సేవా పథకం బాలికల విభాగం ప్రత్యేక శిబిరం గురువారం నాలుగవ రోజు కార్యక్రమాలలో భాగంగా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రచన ఆధ్వర్యంలో పోల్కంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ సమక్షంలో జాతీయ సేవా పథకం పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ సేవా పథకం బాలికల విభాగం నుండి విద్యార్థినులు గ్రామంలో పలుచోట్ల తిరిగి గ్రామస్థులకు ఆరోగ్యం, స్వచ్ఛత,మరియు పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రచన జాతీయ సేవా పథకం అవశ్యకతను పాఠశాల పిల్లలకు వివరించారు.

# బీసీల హక్కుల కోసం 18న బంద్

## చాంబర్ ఆఫ్ కామర్స్ మద్దతు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:స్థానిక సంస్థలలో బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్‌పై హైకోర్టు విధించిన స్టే నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ,బీసీ వర్గాల హక్కుల పరిరక్షణ కోసం జనగాం జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో అక్టోబర్ 18న జిల్లా వ్యాప్తంగా బంద్ నిర్వహించనున్నట్లు జిల్లా కన్వీనర్ సేవెల్లి సంపత్ కురుమ తెలిపారు.ఈ మేరకు గురువారం ఆయన జనగాం జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకల లింగయ్యను కలిసి బంద్‌కు మద్దతు తెలపాలని కోరుతూ మెమొరాండం సమర్పించారు.ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ,"బీసీలకు అన్యాయం జరుగుతోంది.రిజర్వేషన్లు నిలిపివేయడం సామాజిక న్యాయానికి విరుద్ధం.ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి" అని తెలిపారు.అలాగే ఆయన విద్యా సంస్థలు,వ్యాపార సంస్థలు,హొటళ్ళు,మద్యం దుకాణాలు సహా సమాజంలోని అన్ని వర్గాలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.బంద్ పూర్తిగా శాంతియుతంగా,ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించబడుతుందని తెలిపారు.జనగామ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పోకల లింగయ్య మాట్లాడుతూ,"బీసీ జేఏసీ చేస్తున్న ఉద్యమం న్యాయమైనది.చాంబర్ తరపున పూర్తి మద్దతు తెలుపుతున్నాం.బంద్ రోజున అన్ని వ్యాపార సంస్థలు మూసివేయడానికి సభ్యులను కోరుతున్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో దూడల సిద్ధయ్య గౌడ్,జాయ మల్లేష్,పండుగ హరీష్ ముదిరాజ్,మాచర్ల బిక్షపతి, పాశం శ్రీశైలం,చౌదర్పల్లి శేఖర్, ఏనుగుతల యాదగిరి,క కుర్రెముల రమేష్ గౌడ్,కొత్తపెల్లి అభిలాష్,మహేందర్, కొలిపాక నరసింహ,సింగరి ప్రశాంతి యాదవ్,రాజు, శేఖర్ తదితర బీసీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు

# ఆహారపొట్లాల పంపిణి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్ దగ్గర లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం అధ్యక్షుడు లయన్ బండబిక్షపతి అధ్యక్షతన వారి కుమారుడు బండ శ్రీరామ్ పుట్టిన రోజు సందర్భంగా 50 ఆహారపొట్లాలు పంపిణి చేశారు.అలాగే పూర్వ రీజియన్ చైర్మన్ లయన్ శ్రీరామ్ శ్రీనివాస్ 40 సారి రక్త దానం చేశారు.ఇట్టి కార్యక్రమాన్ని ముఖ్య అతిధి గా జోన్ చైర్మెన్ లయన్ బైరు వెంకటేశ్వర్లు విచ్చేసి మాట్లాడుచూ అన్నం పరబ్రహ్మ స్వరూపం...ఏది లోపించినా బ్రతకగలం.కానీ ఆహారం లోపిస్తే బ్రతకలేం.దానాలన్నింటిలోకి అన్నదానం మిన్న అని అన్నారు.కార్యక్రమం లో పూర్వ రీజియన్ చైర్మెన్ ఏనుగు నర్సిరెడ్డి, క్లబ్ కోశాదికారి దాసరి సుమన్,సూర్యారావు రాజు తదితరులు పాల్గొన్నారు.


# రైతుల కష్టాలు తెలిసిన ఏకైక నాయకుడు రవీందర్ రెడ్డి

## టీపీసీసీ జాయింట్ కన్వీనర్ జంగిటి నరేష్





మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం పోచన్నపేట ,నారాయణపురం సదాశివపేట, నక్కవానిగూడెం, కాశి నగర్, గ్రామాలలో రైతులు విద్యుత్ ఓల్టేజి సమస్యలతో రైతులు బాధపడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో సబ్ స్టేషన్ ను మంజూరు చేయిస్తే అప్పటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉండాలని బెదిరించడంతో, సబ్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రజల కోసం కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉండి ప్రజల కష్టాలు తెలిసిన ఏకైక నాయకుడు మాసాపేట రవీందర్ రెడ్డి అని టిపిసిసి జాయింట్ కన్వీనర్ జంగిటి నరేష్ అన్నారు. జనగామ నియోజకవర్గం లో ఐదు మండలాలకు తపాస్పల్లి రిజర్వాయర్ నుండి రావలసిన నీళ్లను సిద్దిపేట జిల్లాకు గత పది సంవత్సరాలుగా నీళ్లు తరలి వెళ్తున్న అప్పటి ఎమ్మెల్యే ,ఇప్పటి ఎమ్మెల్యే మౌనంగా ఉండి వారికి సహకరించి నేడు ఇక్కడి ప్రాంతానికి నీళ్లు రాకుండా ప్రధాన కారణం బిఆర్ఎస్ నాయకులు అని అన్నారు. మీకు చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ నాయకులతో, రైతులతో కలిసి నీటి విషయంలో తపస్పల్లి రిజర్వాయర్ వద్ద బహిరంగ చర్చకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో రైతుబంధు రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండి జనగామ నియోజకవర్గ ప్రాంతంలో వడగండ్ల వర్షానికి రైతులు నష్టపోతే నష్టపరిహారం చెల్లించలేదు, ఏ ఒక్కరోజు కూడా రైతులను పరామర్శించలేదు. ప్రజలు తినే సన్నబియ్యం కు కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ ఇస్తుంటే దొడ్డువడ్లకు బోనస్ ఇవ్వాలంటే పల్లా రాజేశ్వర్ రెడ్డి సన్న బియ్యం ను వ్యతిరేకిస్తున్నట్లే అని తెలియజేశారు. రైతులను మోసం చేసి నీటిని సిద్దిపేట ప్రాంతాన్ని తరలించిన బిఆర్ఎస్ నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ గ్రామంలో కూడా ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జయింట్ కన్వీనర్ జంగిటి నరేష్ ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నల్ల మహేందర్, రమేష్, పోచన్నపేట యూత్ అధ్యక్షులు శ్రీపతి అనిల్, శ్రీనివాస్, మల్లేష్, కర్ణాకర్ కార్యకర్తలు ,నాయకులు, అభిమానులు, పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వమే రైతులకు

# అండగా ఉంటుంది

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:ప్రజా ప్రభుత్వమే రైతులకు అండగా ఉంటుందని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు.ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో జనగామ మండలంలోని వెంకిర్యాల, గానుగుపహాడ్,ఎర్ర గొల్ల పహాడ్,ఎర్రకుంటతండా,వడ్లకొండ,పెద్ద పహాడ్ గ్రామాలలో పిఎసిఎస్ మరియు ఐకెపి సెంటర్ల ద్వారా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాని దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరకు అమ్ముకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జనగామ, చీటకోడూరు పీఏసీఎస్ చైర్మన్ లు నిమ్మతి మహేందర్ రెడ్డి, చిర్ర శ్రీనివాస్ రెడ్డి,జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నామాల శ్రీనివాస్,పర్ష సిద్దేశ్, ప్యాక్స్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి,ఎపిఎం శంకరయ్య,సిఇఓ రామ్మోహన్, భాస్కర్ రెడ్డి,ఎఇఓ ప్రవళిక, అనిల్,కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి,శివరాత్రి కుమార్,జనార్ధన్ రెడ్డి, మిద్దెపాక సిద్ధులు,ప్రభాకర్, గాజే అనిల్,జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాశ్ యాదవ్,ముక్కెర యాదగిరి,జడల మల్లేష్, దండెబోయిన ధర్మేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు రఘు గౌడ్,రాజు,అరవింద్ , శ్రీను మరియు వివిధ గ్రామాల నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం రైతును రాజును చేయాలనే లక్ష్యంతో రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న అన్నారు. గురువారం బచ్చన్నపేట మండలంలోని చిన్నరామచర్ల, నక్క వాని గూడెం, ఇటుకలపల్లి, రామచంద్రపురం, కొన్నే ,లింగంపల్లి సాల్వాపూర్ ,నాగిరెడ్డిపల్లి ,పడమటి కేశవాపూర్, గంగపురం గ్రామాలలో ఐకేపీ, పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి, పిఎసిఎస్ కేంద్రాలలోనే రైతులు ధాన్యం అమ్ముకోవాలని, దళారుల వద్దకు వెళ్లి నష్టపోవద్దని అన్నారు. మొదటి గ్రేడ్ రకం ధాన్యానికి రూ. 2389, రెండవ గ్రేడ్ ధాన్యానికి రూ. 2369 మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సీజన్లో రైతులకు మద్దతు ధరతో పాటే సన్నవడ్లకు బోనస్ డబ్బులు కూడా రైతుల ఖాతాలలో వారం రోజుల్లో జమ కానున్నాయని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యమని,వరి కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరపాలని రైతులను ఎవరైనా ఇబ్బందులు పెడితే వెంటనే సమాచారం ఇవ్వాలని ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేదే లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ బాలస్వామి, ఏపీఎం రవి, కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జ్ బండ కింది హరిబాబు, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిఎండి మసూద్ ,జంగిటి విద్యనాథ్, మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య బాపిరెడ్డి, నారాయణరెడ్డి, నిమ్మ కరుణాకర్ రెడ్డి, కళ్లెం రమేష్, జ్యోతి భాస్కర్, ఇరుగు ప్రకాష్, కొండ స్వామి, తదితరులు పాల్గొన్నారు.







### ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై జరిగిన
## పాశావిక దాడిని నిరసిస్తూ



తిరుమలాయపాలెం, అక్టోబర్ 17 //మన సాక్షి గొంతుక న్యూస్// సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస "గవాయి" మీద జరిగిన దాడికి నిరసనగా నేడు తిరుమలాయపాలెం "మండలంలోని ఉదయం 11 గంటలకు "అంబేద్కర్ సెంటర్" నుంచి "ఎమ్మార్వో ఆఫీస్ "వరకు ర్యాలీ నిరసన కార్యక్రమం జరుగుతుంది. తదుపరి "ఎమ్మార్వో గారికి "వినత పత్రం" ఇవ్వటం జరుగుతుంది.కావున "మండలంలోని"మేధావులు,నాయకులు, "భారీగా "తరలివచ్చి ఈ యొక్క కార్యక్రమాన్ని "విజయవంతం "చేయాలని. తిరుమలాయపాలెం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవింద సురేష్ ప్రకటనలో తెలియజేశారు .



## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా : కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 16, (మనసాక్షి గొంతుక): కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు ఆద్వర్యంలో పల్లగుట్ట గ్రామానికి చెందిన దార కృప హార్ట్ సర్జరీ కోసం 2.5 లక్షల ఎల్వోసి అందజేశారు. అనంతరం పల్లగుట్ట గ్రామ అభివృద్ధికి అన్నివిధాలా సహకరించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు దార రాజు, మార్కెట్ డైరెక్టర్ పేరాల సుధాకర్, ఎనగందుల నరసింహ రెడ్డి, మాజీ సర్పంచ్ పిట్టల ఎల్లయ్య, జీడి ఆనందం, గుర్రపు యాదగిరి, కుంచాల సంపత్ రాజ్, దార అశోక్ పాల్, యువజన నాయకులు ఇసురం కృష్ణ, ఐలపాక మనోజ్ కుమార్, జీడి జైరాజ్ తదితరులు పాల్గొన్నారు.




### ఓట్ చోర్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు
## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ బోనకల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓట్ చోర్ పై ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు పంచాయతీ కార్యాలయం ముందుగల అంబేద్కర్ జగ్జీవన్ రావుల విగ్రహాలకు ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు మరియు పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ లు పూలమాలలు వేసి, ర్యాలీ ముఖ్య ఉద్దేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు నరేంద్ర మోడీ ప్రభుత్వం మరియు ఎలక్షన్ కమిషన్ల ఆధ్వర్యంలో ఓట్ల చోరీ జరుగుతున్న అంశం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఏఐసిసి మరియు పిసిసి ఆదేశాల మేరకు స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచన మేరకు గ్రామాలలో ప్రజల నుండి సంతకాల సేకరన జరిగింది.రానున్న ఎన్నికల్లో కూడా దొంగ ఓట్లను చేర్చి గెలుపు కోసం బిజెపి ప్రయత్నిస్తుందని ప్రజలు జాగ్రత్తగా గమనించి తమ ఓట్లు ఉన్నాయో లేవో చూసుకొని అపరిచితులు సంబంధం లేని వ్యక్తులు నమోదు చేయించుకునే ఓట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.అలాగే రాహుల్ గాంధీ చేపట్టిన యాత్రకు ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటపల్లి స్వామి, యువ నేత బీపీ నాయక్,సీనియర్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, పిల్లలమర్రి నాగేశ్వరరావు,క్లస్టర్ ఇంచార్జ్ ఎర్రంశెట్టి సుబ్బారావు, యువ నాయకులు మరియు అడ్వకేట్ మోర్ల వంశీ,మాజీ గ్రామ అధ్యక్షుడు మరిదు శ్రీను,యార్లగడ్డ శ్రీను,తాజా మాజీ సర్పంచ్ భూక్య సైదా నాయక్,మాజీ ఎంపీటీసీ మంద హైమావతి, గ్రామ కమిటీ సభ్యులు ఉపేందర్,జ్వాలా, రాముడు,వేణుగోపాల్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా తమ న్యాయమైన సమస్యలపై కదం దొరికిన వివోఏలు



తిరుమలాయపాలెం అక్టోబర్ 17 //మన సాక్షి గొంతుక// న్యూస్ఏళ్ల తరబడి వివో ఏ లు ప్రభుత్వ ఒప్పంద కార్మికులుగా పనిచేస్తూ ప్రభుత్వం నిర్వహించే ప్రతి పనిలో వివోఏలకు పనులప్పగిస్తూ వెట్టి చాకిరీ చేయిస్తూ కనీస వేతనం ఇవ్వకుండా పని ఒత్తిడి కల్పిస్తూ ఇబ్బందులు గురి చేస్తుందని తమ న్యాయమైన డిమాండ్ల కోసం హైదరాబాద్ సెర్ప్ ఆఫీస్ ముట్టడికి రాష్ట్రవ్యాప్తంగా వివోఎ లు రాష్ట్ర యూనియన్ సంఘం పిలుపుమేరకు ముట్టడికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొని అక్రమ అరెస్టులు చేశారని వివోఏ లు ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాదు నగరంలోని వందలాదిమంది వివో ఏ లను వివిధ పోలీస్ స్టేషన్లో అక్రమ అరెస్టులు చేసి బంధించారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ మంత్రులు అంతా ఇందిరమ్మ రాజ్యం మహిళల అభివృద్ధికి కృషి చేస్తుందని చెప్తున్నారు కానీ అది ఆచరణ సాధ్యం కావట్లేదని ప్రాధేయ పడుతున్నారు. మహిళా సంఘాలను కోటీశ్వరులు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పున్నారు. కానీ మహిళా సంఘాలను నడిపించే వివోఏ లను మాత్రం పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకాల్లోనూ వివోఏ లకు ప్రభుత్వ యంత్రాంగం అప్పగిస్తుందని ఎన్నికలు మొదలుకొని పోల్ స్లిప్పులు, ఇంటింటి సర్వే, వయోవృద్ధుల వికలాంగుల సర్వే కిశోర బాలికలు, 18 సంవత్సరాల నిండిన యువతలను గ్రూప్లో చేర్చడం 60 ఏళ్లు నిండిన వయోవృద్ధుల గ్రూపులు, యూరియా కట్టల పంపిణీ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీలకు విద్యార్థులకు యూనిఫామ్ లు, నూతన ఓట్లు నమోదు సర్వే వరి కొనుగోలు కేంద్రాలు మిర్చి కొనుగోలు కేంద్రాలు బ్యాంకు లింకేజీలు ఇప్పించుట తిరిగి చెల్లించుట ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకాలలో వివోఎ లా పాత్ర కీలకం ఇంతటి మహొన్నతమైన వృత్తిని ఎంచుకొని కత్తి మీద స్వాములగా గంటి మీద నిద్ర లేకుండా గ్రూపులను నడిపిస్తుంటే కనీస వేతనం ప్రభుత్వ అమలు చేయట్లేదని పని ఒత్తిడి తగ్గించాలని చలో హైదరాబాద్ బాట పట్టారు. అయినా అధికారులు వారి సమస్యలను వినకుండా అక్రమ అరెస్టులు చేయడం ప్రభుత్వానికి మంచిది కాదని వివిధ ప్రజా సంఘాలు కోరుతున్నారు

## కార్మికుల ను వేదింపులకు గురి చేస్తున్న అధికారుల పై యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలి.



మన సాక్షి గొంతుక గోదావరిఖని సింగరేణి మైన్స్.విధుల్లో ఉన్న కార్మికుల పై ఇన్ ఫార్మర్ గిరి చేస్తే అధికారుల ను కార్మికులే తరిమి కొట్టే పరిస్థితి వస్తుంది.సింగరేణి సంస్థ ప్రభుత్వ రంగ సంస్థ - ప్రైవేటు సంస్థ లాగా వ్యవహరిస్తే సహించేది లేదు.సి.ఎస్.పి గేట్ మీటింగ్ లో అధికారుల పై మండి పడ్డ ఏఐటియుసి నాయకులు.సింగరేణి లో కార్మికులను వేదింపులకు గురి చేస్తే గుర్తింపు సంఘం ఏఐటియుసి చూస్తూ ఊరుకోదని, కార్మిక వ్యతిరేక విధానాల కు పాల్పడుతున్నఅధికారులను కార్మికులే తరిమి కొట్టే పరిస్థితి వస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు. గురువారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ సి.ఎస్.పి లో జరిగిన ఏఐటియుసి గేట్ మీటింగ్ లో వారు పాల్గొని మాట్లాడుతూ వన్ సి.ఎస్.పి లో అధికారులు కొంత మంది కార్మికులను, సూపర్ వైజర్ లను ఏర్పాటు చేసుకొని వారిని ఇన్ ఫార్మర్ లు గా, గూఢ చారులు గా వాడుకుంటూ విధులు నిర్వహిస్తున్న కార్మికుల పై ఫోటోలు, వీడియోలు తీసి వారిని మానసికంగా వేదింపులకు గురిచేయడం ఏం విధానమని వారు మండి పడ్డారు, ఇది ప్రభుత్వ రంగ సంస్థ అని, ప్రైవేటు సంస్థ లాగా వ్యవహరిస్తూ కార్మికుల ను వేదింపులకు గురి చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. వన్ సి.ఎస్.పి అధికారులు నియంత లాగా వ్యవహరిస్తూ వారికి నచ్చిన కార్మికుల ను ఎలాంటి విధులు అప్పచెప్పకుండ ఉచితంగా మస్టర్లు ఇస్తూ ఇన్ ఫార్మర్ లు గా, గూఢ చారులు గా పెట్టుకొని కార్మికుల విధుల్లో జోక్యం చేసుకుంటూ వారిని మానసికంగా వేదింపులకు గురి చేయడం ఏం విధానమని వారు అధికారుల ను ప్రశ్నించారు, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న అధికారుల పై యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని లేనిచో కార్మికులే వారిని తరిమి కొట్టే పరిస్థితి వస్తుందని, కార్మికుల కు ఏఐటియుసి అండగా ఉంటూ పోరాటాలు చేస్తుందని వారు పేర్కొన్నారు. సింగరేణి లో కార్మికుల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం నిరంతరం పోరాడేది ఏఐటియుసి మాత్రమే నని వారు పేర్కొన్నారు. సంస్థ రక్షణ కోసం కృషి చేస్తున్న సంఘం ఏఐటియుసి మాత్రమేనని, సంస్థ లో కార్మికుల కు అన్యాయం జరిగితే ఏఐటియుసి చూస్తూ ఊరుకోదని వారికి అండగా ఉంటుందని వారన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి డిపార్ట్మెంట్ ల ఇంచార్జీ సయ్యద్ సోహేల్, నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి, డిపార్ట్మెంట్ కార్యదర్శి బండి మల్లేష్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్, డిపార్ట్మెంట్ నాయకులు బి.సమ్మయ్య, జానీమియా, రాజేశ్వరరావు , సుభాష్, బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్రజ్యోతి రిపోర్టర్ మాధవ రావు తండ్రి ను పరామర్శించిన ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్

మన సాక్షి గొంతుక గోదావరిఖని నియోజకవర్గ శాసనసభ్యులు గోదావరిఖని ఏరియా ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఫార్చ్యూన్ సిగ్మా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ మాధవరావు తండ్రి శ్రీ రాజేశ్వరరావు కాలు ఇన్‌ఫెక్షన్ కారణంగా చికిత్స పొందుతున్నారు. వారిని ఎమ్మెల్యే పరామర్శించారు. మ ఆరోగ్య పరిస్థితిని వైద్యుల వద్ద అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు







## కండక్టర్ దర్శి సైదులు ఆకస్మిక మృతి

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర మండలం వంగవీడు గ్రామం స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన దర్శి చిన్న పుల్లయ్య(లేటు) - బుచ్చమ్మ దంపతుల పెద్ద కుమారుడు దర్శి సైదులు టీఎస్ ఆర్టీసీలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు.ఎప్పటిలాగే ఈరోజు కూడా భద్రాచలం నుండి వెంకటాపురం వెళుతున్న ఆర్టీసీ బస్సులో టికెట్స్ కొడుతుండగా దుమ్మగూడెం మండలం ముల్కపాడు రాగానే కండక్టర్ సైదులకు అకస్మాత్తుగా హార్ట్ ఎటాక్ రావడం జరిగింది.బస్సులోనీ ప్రయాణికుల సహాయంతో ముల్కపాడు లోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లగా అక్కడి వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కొరకు భద్రాచలం తీసుకెళ్లాలని సూచించడం జరిగింది.భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో దర్శి సైదులు తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న భార్య లక్ష్మి సైదులు అన్నదమ్ములు తల్లి బంధుమిత్రులు శోక సముద్రంలో మునిగిపోయారు. ఒక్కసారిగా వంగవీడు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.